**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.08-09-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/91- విజయవాడ నగరపాలక సంస్థ సింగ్ నగర్ ఫ్లైఓవర్ ప్రక్కన రైల్వే గేటు వద్ద రైల్వే శాఖ వారి అనుమతితో రోడ్ అండర్ బ్రిడ్జిను రూ.3,75,00,000/-ల అంచనా విలువతో నిర్మించుటకు అనుమతి కోరుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచగా, కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.80, ది.04-08-2011 నందు స్థల పరిశీలన చేసిన తదుపరి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు.

అందుపై ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారు ది.09-08-2011 సదరు సింగ్‌నగర్ ఫ్లైఓవర్ ప్రక్కన ప్రతిపాదిత రోడ్ అండర్ బ్రిడ్జి ప్రదేశమును పరిశీలన చేసియున్నారు.

స్థల పరిశీలనాంతరము ప్రస్తుత సింగ్‌నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ప్రమాదములు నివారణకు మరియూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకుగాను లైట్ వెహికల్స్, సైకిల్సు, రెండు చక్రముల వాహనములు మరియు పాదచారులు ప్రయాణించుటకు అనువుగా సింగ్‌నగర్ ఫ్లై ఓవర్ ప్రక్కన రైల్వే గేటు వద్ద రైల్వే శాఖ వారి అనుమతితో రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మించుటకు నిర్ణయించుటమైనది. సదరు రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణమునకు అగు అంచనా వ్యయము రూ.3,75,00,000/-లలో 50% వ్యయము ప్రజా ప్రతినిధుల నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి అనగా ఎ.సి.డి.పి., యం.పి., లాడ్స్ మరియు యం.యల్.సి. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి పొందుటకు ప్రతిపాదించగా ఈ 50% నిధులలో శ్రీ మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యులు గారు ముందస్తుగా రూ.50 లక్షలను తమ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి మంజూరు చేయుటకు హామీ ఇచ్చియున్నారు, ఈ మొత్తమును మొదట ఖర్చు చేయుటకు, మిగిలిన 50% మొత్తము అనగా (రూ.1,87,50,000/- + 7,50,000/- Centage charges) మొత్తము రూ.1,95,00,000/- విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు (2012-13 జనరల్ బడ్జెట్) సింగ్‌నగర్ ఫ్లై ఓవర్ ప్రక్కన రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మించుటకుగాను ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ11- 12873/2011).

2/92- జి.ఓ. నెం.94, తేది: 1-7-2003 నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ మాసం నుండి అమలులో వచ్చు విధముగా స్టాండర్డ్ షెడ్యూలు ఆఫ్ రేట్స్ నిర్ణయించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు. అందుపై బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్సు వారు ది.27-06-2011న సమావేశమై 2011-12 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు. బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్సు వారు ప్రొసీడింగ్స్ నెం.ENC / IW / P&M / EE3 / DEE-10 / AE / 13305 / 11 / Vol-32, తేది: -07-2011 నందు 2011-12 సంవత్సరమునకు సంబంధించిన రేట్లను వెబ్ సైట్ ద్వారా విడుదల చేసినారు.

2011-12 సంవత్సరము కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిల్ వారి ముందుంచుచూ సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ తయారుచేయు అంచనాలలో అమలుపరచుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.(ఆర్.సి.నెం.సి.ఇ.137909/2008).

3/93- ది.2-9-2011 నాటి లేఖ నందు గౌ. విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ లగడపాటి రాజగోపాల్ గారు విజయవాడ పట్టణ పరిధిలో ప్రస్తుతము వున్న పోలీస్ కంట్రోల్ రూమ్ సెంటర్ నందు యిటీవల గౌ.దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగియున్నదని, అందుకుగాను వారి గౌరవార్థము ప్రస్తుతము వున్న పోలీస్ కంట్రోల్ రూమ్ సెంటర్ పేరును "వై.ఎస్.ఆర్. సర్కిల్" గా మార్పు చేయుటకు తమ లేఖ నందు కోరియున్నారు.

ప్రస్తుతము సదరు సర్కిల్‌నకు స్థానికముగా పోలీస్ కంట్రోల్ రూము సెంటర్‌గా వాడుకగా మాత్రమే ఉన్నది. ప్రస్తుతము వై.ఎస్.ఆర్. సర్కిల్‌గా నామకరణము చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి అవసరమై యున్నందున సదరు విషయము కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది. (ఆర్.సి.జి1-117532 / 2010)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

# పు ర ప రి పా ల నా  శా ఖ

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. 09-09-2011

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.08-09-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

## ది.08-09-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/91 - ప్రత్యేక అధికారి గారి పరిశీలనలో ఆ ప్రదేశములో మరియొక మార్గము కొద్ది దూరములో ఉన్నట్లు గుర్తించి యున్నందున, నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా JnNURM షేరు కొరకు మరియు ఇతర అత్యవసర పనుల నిమిత్తము ఎమౌంటు అవసరమై ఉన్నందున ఈ అంశమును వాయిదా వేయుచూ తీర్మానించటమైనది.

2/92 - ఆమోదించడమైనది.

3/93 - ఈ విషయములో H.M.C. Act ప్రకారము Naming of Circles పై ప్రత్యేక వివరణ లేనందున, ప్రభుత్వము వారిని సదరు వివరణ కోరవలసినదిగా తీర్మానించడమైనది.

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//